క్లుప్తంగా

భీమవరం టూ టౌన్ సీఐగా శ్రీనివాసు

సాక్షి, భీమవరం: భీమవరం టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి శ్రీనివాసు నియమితుల య్యారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న బి కృష్ణకు మార్ కైకలూరు రూరల్ సర్కిల్ సీఐగా బదిలీ అయ్యారు.

మోగల్లులో ఫ్యామిలీ ఫిజీషియన్



మోగల్లులో రోగులను పరీక్షిస్తున్న పీహెచ్‌సీ వైద్యులు

పాలకోడేరు:మండలంలోని మోగల్లులో గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి తొమ్మిది రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్‌సీ రంగమనాయుడు, వైద్యులు స్వర్ణ నిరంజని, ఏఎన్‌ఎంలు ధనలక్ష్మి, ఉషారాణి, ఉషా సుందరి, ఎం.ఎల్‌హెచ్‌పిలు ఇందిర, సునంద, ఆశ వర్కర్లు,104 సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యం దిశగా కృషి చేయాలి

యలమంచిలి: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం కలిగి ఉండాలని సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ చెప్పారు. కాజ తూర్పు గ్రామంలోని హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ అనంతరం హైస్కూల్ విద్యార్థులతో కొంత సమయం ముచ్చటించారు. లక్ష్యం లేని విద్య గమ్యం తెలియని ప్రయాణం లాంటిదన్నారు. కనుక ప్రతి ఒక్కరూ లక్ష్యం ఏర్పరచుకుని దాని సాధనకు సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాల స్లాబు దెబ్బతిని తరగతి గదుల్లో వర్షం కురుస్తుందని హెచ్‌ఎం మహ్మద్ లియాఖత్ ఆలీ సబ్ కలెక్టర్‌కు వివరించారు. రెండేళ్ల క్రితం మరమత్తులకు నిధులు వచ్చాయని, కోవిడ్ వల్ల పనులు చేయలేదన్నారు. పూర్తి స్థాయిలో కొత్త భవనాలు నిర్మించాలని ఆలీ సబ్ కలెక్టర్‌ను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

పాలకొల్లు అర్బన్: పేద విద్యార్థులను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పేద విద్యార్థులకు రూ.10వేలు విలువైన నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రావాడ సతీష్, కోశాధికారి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ యిమ్మిడి రాజేష్, సభ్యులు చందక రాము, మద్దాల రాంప్రసాద్, మద్దాల వాసు, కానూరు ప్రభాకరరావు, పొతాబత్తుల సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్ నాగలక్ష్మి, హెచ్‌ఎం బాదంపూడి రాజు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం



దగ్ధమైన పెంకుటిల్లు

వీరవాసరం: మండలంలోని వడ్డిగూడెం గ్రామానికి చెందిన గురుదాసు విజయరాజుకు చెందిన పెంకుటిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం తెల్లవారుజామున దగ్ధమైంది. ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారుజామున అటుగా వెళుతున్న కొంతమంది మంటలు చూసి కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న విజయరామరాజు కుటుంబ సభ్యులు బయటికి పరుగులు తీశారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేయగా ఎంతోసేపటికీ ఆగకపోవడంతో భీమవరం అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి సంఘటనా స్థలానికి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లో వస్తువులన్నీ అగ్నికి అహుతయ్యాయి. సంఘటన ప్రాంతాన్ని వీరవాసరం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సందర్శించారు. సుమారు రూ.5 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

సిద్ధాంతి ప్రసాద్‌కి అవార్డు

పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాల గ్రామానికి చెందిన వైసీపీ నేత, సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు, ఆధ్యాత్మిక వేత్త ర్యాలి శివ రామకృష్ణప్రసాద్(సిద్ధాంతి) డా.ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ నెల 27న విజయవాడలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.



పాలకోడేరు: విస్సాకోడేరు లో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు



ఆకివీడు: చినమిల్లిపాడులో గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కఠారి జయలక్ష్మి



కాళ్ల: కోలనపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి

గ్రామాల్లో జోరుగా జగనన్న సురక్ష శిబిరాలు

భీమవరం (ప్రకాశంచౌక్): జగనన్న సురక్షతో అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. భీమవరం పట్టణంలో మంగళవారం 24, 11, వార్డుల్లో జరిగిన జగనన్న సురక్ష క్యాంపుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పలు రకాల ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు స్థానికంగానే పలు రకాల సేవలు అందుతున్నాయన్నారు. సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం జగనన్న ధ్యేయమని తెలిపారు. రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత యనమదుర్రు డ్రైయిన్‌పై ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్డులు నిమిత్తం 36 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందని, రూ.2 కోట్ల 30 లక్షల నిధులతో తాడేరు వంతెనను నిర్మిస్తున్నామన్నారు. భీమవరం నియోజకవర్గంలో 300 ఎకరాల భూమిని సేకరించి సుమారుగా 15 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి మొదటి విడత గృహాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తోట భోగయ్య, జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, పార్టీ నాయకులు కోడే యుగంధర్, కందికట్ల ఎడ్వర్డ్, ముల్లి నరసింహమూర్తి, పాలవెల్లి మంగ, వేంద్ర విజయదుర్గ, కానుబోయిన వెంకటరమణ లక్కు త్రిమూర్తులు, అధికారి వెంకన్న, రామాయణం గోవిందరావు, కడియం ప్రసాద్, అల్లూరి నాగవల్లి, పాలపర్తి జోనా, గంటా సుందర్ కుమార్, ,భలే ఏసుబాబు తదితర నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు. 37వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇన్‌చార్జ్ చెన్ను చంటి, పార్టీ రాష్ట కార్యదర్శి ఏఎస్‌రాజు, జేసీఎస్ కన్వీనర్ గాదిరాజు తాతరాజు లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేశారు.

ప్రజా పాలకుడు సీఎం జగన్

పాలకోడేరు: ప్రజల అవసరాలు తెలుసుకుని, తదనుగుణంగా పాలించేవాడే పాలకుడని, అలాంటి పాలకుడే మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని డీసీసీబీ చైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. మంగళవారం విస్సాకోడేరు, శృంగవృక్షం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. విస్సాకోడేరులో జరిగిన కార్యక్రమంలో పీవీఎల్ పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, పిన్నమరాజుపృథ్వీరాజ్, పిన్నంరాజు సహదేవరాజు, సొసైటీ అధ్యక్షుడు గెడ్డం జోషి, సామంతపూడి బాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డి.ఆర్ స్వర్ణలత, ఉప సర్పంచ్ కందుల నాగరాజు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ,లక్ష్మీపతి, శృంగవృక్షం సర్పంచ్ జంగం సూరిబాబు, వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్, బొక్కా రాంబాబు, తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఎంపీడీవో మురళి గంగాధర్ రావు, ఆర్ఐ నాగభూషణరావు, సచివాలయ ఉద్యోగులు వలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.



భీమవరం అర్బన్: తుందుర్రులో అర్హులైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

ఉండి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం ఉండి రెండు, మూడు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పీవీఎల్ వివిధ విభాగాలకు చెందిన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, కమతం బెనర్జీ, రాష్ట డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, యేడిద వెంకటేశ్వర రావు, కరిమెరక చంద్రరావు, రణస్తుల మహంకాళి, గుండాబత్తుల సుబ్బారావు, బడుగు బాలాజీ,అంగర రాంబాబు, కరిమెరక శివనాగరాజు, గలావిల్లి ధనుంజయ, బొచ్చా అచ్చారావు, రాయి సతీష్, శేషాద్రి శ్రీను, బీ రామకృష్ణ, ఎంపీడీవో ఏవీ అప్పారావు, ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో వెల్లువలా ధ్రువపత్రాలు

ఆకివీడు: జగనన్న సురక్ష పథకం ద్వారా విద్యార్థులకు, ప్రజలు పైసా ఖర్చులేకుండా ధ్రువపత్రాల్ని వారి గ్రామంలోనే అందజేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ చెప్పారు. మండలంలోని చినమిల్లిపాడు, అజ్జమూరు గ్రామాల్లో జగనన్న సురక్ష పథకంలో ధ్రువపత్రాలను పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కందుల వాణీ, ఎమ్మార్వో విజయలక్ష్మీ, సర్పంచ్‌లు గురుదాసు సీత, చిలంకూరి చలపతిరావు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి మంచి చేస్తున్న సీఎం జగన్‌పై విమర్శలా

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబానికి మంచి చేయాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్రాల పథకాల్లో కొన్ని కారణాల వల్ల సంక్షేమ లబ్ధి చేకూరని వారికి కూడా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మేలు చేస్తున్నారని అటువంటి వారిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రాక్షసుల్లా అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు, గూట్లపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కుల, ఆదాయ, జనన,మరణ, ఫ్యామిలీ, తదితర 11 ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరిసింహరావు, తహశీల్దార్ వై. రవికుమార్, సర్పంచ్‌లు ఆరేటి వీరాస్వామి నాయుడు, సోడదాసి లలితకుమారి, కొట్టు త్రినాథ్, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జీసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్, కొట్టి కుటుంబ రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజా సమస్యలకు పరిష్కారం

కాళ్ల: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతుందని జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ప్రజా ప్రతినిదులు అధికారులు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో కోలనపల్లి గ్రామంలో ప్రజల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు , ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, ఎంపీటీసీలు, మండల ప్రత్యేక అధికారి కె.కిషోర్ కుమార్, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీవో స్వాతి, కార్యదర్శులు, ఆయా శాఖ అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు మేలు

వీరవాసరం: జగనన్న సురక్షతో ప్రజలు మేలు జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు(బాబు)అన్నారు. మండలంలోని మంగళవారం మత్స్యపురిపాలెం, తోలేరు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఓంకారం, కురెళ్ల వెంకట పద్మావతి, చవ్వాకుల సత్యనారాయణ, భోగిరెడ్డి శ్రీనివాస్, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్ కుమార్ , కడలి ధర్మారావు, గెడ్డం భాస్కరరావు, పాలమూరు బులిరాజు, డీవీడీ ప్రసాద్, కడలి శ్రీరాములు, మండపాక రాంబాబు, నవరం సుబ్బరాయుడు, కురెళ్ల త్రిమూర్తులు, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సైన్సు కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉండి: ఇంటర్ అనంతరం ఉన్నత చదువులకు వెళ్లే యువతీ యువకులకు కమ్యూనిటీ సైన్సు కోర్సు ఉత్తమ మైందని కేవీకే కమ్యూనిటీ సైన్సు శాస్త్రవేత్త డాక్టర్ దెబోరామెస్సియానా మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గుంటూరు లాంఫారం లో ఉన్న కళాశాలలో అడ్మిషన్‌లు జరుగుతున్నాయని ఇంటర్ బైపీసీ, ఎంపీసీలో ఉత్తీర్ణులైన వారు, మూడేళ్ల హోంసైన్సు, అగ్రికల్చర్ డిప్లమో పాసైన బాలబాలికలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఏఎన్‌జీఆర్ఏయు డాట్ ఏసీ డాట్ ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఈ నెల 31వ తేదీ దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించారని తెలిపారు. కమ్యూనిటీ సైన్సు చదివే వారికి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో నెలకు రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు జీతం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. కోర్సు పూర్తి చేసిన అనంతరం ఎంఎస్సీ, పీహెచ్‌డీ కోర్సులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

విజయవంతంగా జగనన్న సురక్ష కార్యక్రమాలు



అజ్జమూరు గ్రామంలో విలేకర్లతో మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఆకివీడు: జగనన్న సురక్ష కార్యక్రమాలు భీమవరం డివిజన్ పరిధిలో విజయవంతంగా జరిగాయని టాస్క్‌ఫోర్సు ప్రతినిధులు తెలిపారు. ఆయా మండలాల్లో సురక్ష కార్యక్రమాల్ని పరిశీలించిన అనంతరం మంగళవారం మండలంలోని అజ్జమూరు గ్రామంలో జరిగిన సురక్ష కార్యక్రమాన్ని టాస్క్‌ఫోర్సు పరిశీలించింది. అనంతరం విలేకర్లతో టాస్క్‌ఫోర్సు బృందం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన 11 అంశాలకు సంబంధించిన ధ్రువపత్రాలే కాకుండా అడంగళ్, 1బీ, విద్యుత్, తదితర వాటి ధ్రువపత్రాల్ని కూడా ప్రజలకు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రతీ గ్రామంలోనూ 800 నుంచి రెండు వేల వరకూ ధ్రువపత్రాల పంపిణీ జరుగుతుందని చెప్పారు. కోట్లాది రూపాయల విలువైన ధ్రువపత్రాల్ని ప్రజలకు, విద్యార్థులకు ఉచితంగా అందజేసే కార్యక్రమాలకు మంచి స్పందన వస్తుందని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, సంతోషంగా ధ్రువపత్రాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్సు ప్రతినిధులు జవహర్ హుస్సేన్, కె.అరుణ కుమార్, రాష్ట ఆడిటర్ కుమారితో పాటు తహసీల్దార్ విజయలక్ష్మీ, ఏఓ ప్రియాంక, సర్పంచ్ చెలంకూరి చలపతిరావు,కార్యదర్శులు ఆనంద్, దుర్గారావు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసనలు



భీమవరంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేస్తున్న దృశ్యం



భీమవరంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న దృశ్యం



ఉండి సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

సాక్షి, భీమవరం: మణిపూర్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. మంగళవారం భీమవరంలో నిరసన ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లుల శ్రీనివాసరావు, బంగారు శివ, వరలక్ష్మి, సత్యవతి, లక్ష్మి, నీలపు దుర్గారావు, పాలా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

సాక్షి, భీమవరం: దేశభక్తి, మహిళల పట్ల గౌరవం అంటూ బిజెపి చెబుతున్న మాటలకు చేతలకు పొంతనలేదని మణిపూర్ ఘటనలు రుజువు చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ బాబురావు అన్నారు. మంగళవారం భీమవరంలో రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని, దాడులను అరికట్టాలని, మహిళలపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు లంకా కృష్ణమూర్తి, తమ్మినీడి నాగేశ్వరావు, ఎం వైకుంఠ రావు, ఆకుల హరేరామ్, ఎం రామాంజనేయులు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, షేక్ వల్లి చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిగా కొనసాగే హక్కు మోదీకి లేదు

ఉండి: గత మూడు నెలల నుంచి మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ తనకేమీ తెలియదు అన్నట్టు వ్యవహరిస్తున్న నరేంద్రమోదీ దేశ ప్రధానిగా కొనసాగే నైతుక హక్కు లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. మణిపూర్ హింసాకాండను ఖండిస్తూ మంగళవారం ఉండి మెయిన్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు,గంజి రాజు, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, తమ్మరాని శ్రీనివాస్, బద్దా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ గుణాత్మక విద్యను అందించాలి



స్థానిక బాలికోన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న అధికారులు

ఆకివీడు: ఆంగ్ల విద్యా బోధనలో విదేశీ యాసను మిళితం చేస్తూ విద్యార్థులకు బోధన అందజేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ ఆర్వీ. నారాయణ(విక్రమ్) సూచించారు. స్థానిక సరోజినీ నాయుడు బాలికోన్నత పాఠశాల, పులవర్తి లక్ష్మణ స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో సబ్జెక్ట్ బోధనలో భాగంగా విక్రమ్ ఉపాధ్యాయులకు పలు అంశాలపై సూచనలిచ్చారు. విద్యార్థులు ఆసక్తిగా పాఠాలు వినే విధంగా ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. పాఠ్యాంశాలపై విషయ అవగాహన పెంపొందించాలన్నారు. డిజిటల్ పాఠ్య బోధన విద్యార్థులకు ఆసక్తికరంగా చూపించాలని విక్రమ్ తెలియజేశారు. ప్రతీ విద్యార్థికి గుణాత్మక విద్య(తరల్) సులభతరంగా అందజేయాలన్నారు. ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్ర, అయిభీమవరం, చినకాపవరం, జెడ్పీ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమవరంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



భీమవరంలో ప్రభుత్వ పాఠశాలను మూయించి వేసిన దృశ్యం

సాక్షి, భీమవరం: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌లో భాగంగా భీమవరంలో మంగళవారం ప్రైవేట్, కార్పొరేట్, ప్రభుత్వ విద్యా సంస్థలను ఏఐఎస్ఎఫ్, టియస్ఎస్ఎఫ్ నాయకులు మూయించి వేసారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు లేవని, కొన్ని హాస్టల్స్‌కు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్స్ అన్నింటికి సొంత భవనాలు మంజూరు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మొటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి, టియస్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాండ్రు సందీప్, యమురళి, యం అనీల్, చెల్లబోయిన కిరణ్ కుమార్ , కోళ్ల నాగబాబు, వీరమల్లు భార్గవ్ సరస్వతిరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణం



సంయుక్త కిసాన్ మహోత్సవం జిల్లా సదస్సులో మాట్లాడుతున్న నాగేంద్ర

సాక్షి, భీమవరం: వ్యవసాయ నష్టాలు, రైతుల ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని రైతు సమైక్య రాష్ట అధ్యక్షుడు యెర్నేని నాగేంద్ర అన్నారు. మంగళవారం భీమవరం ప్యాడీ రైస్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సంయుక్త కిసాన్ మహోత్సవం (ఎస్‌కేఎం) జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. వ్యవసాయ నష్టాలకు, రైతు ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం విధానాలు కారణమని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిపార్సులను అమలుచేయాలని, మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని, రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, వ్యవసాయపంపుసెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు నాయకులు ఆకుల హరే రామ్, తమ్మినీడి నాగేశ్వరరావు, పాలా రామదాసు, బి వాసుదేవరావు. ఎం రామాంజనేయులు, దండు శ్రీనివాసరాజు, జక్కం శెట్టి సత్యనారాయణ, జెఎన్వి గోపాలన్, చినిమిల్లి వీరబాబు, చింతకాయల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు భీమవరం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

భీమవరం (ప్రకాశంచౌక్): నేడు భీమవరం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దాడిశెట్టి రాజా హాజరవుతారు. జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొంటారు.

కళ్లకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



గొల్లవానితిప్ప పీహెచ్‌సీలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: కళ్లకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని సీహెచ్ ధనలక్ష్మి సూచించారు. భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో కొప్పర్తి వీరాస్వామి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని ధనలక్ష్మి మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిని ప్రతి ఒక్కరూ తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 160 మందికి ఆప్తమిక్ అధికారి బి రామకృష్ణ కంటి పరీక్షలు నిర్వహించగా 25 మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించి ఏలూరు ఆస్పత్రికి రిఫర్ చేశామన్నారు. కళ్ల సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు, శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో బాలమణి, డీహెచ్ఎస్ పుష్ప, ఎంపీహెచ్‌ఈవో అప్పారావు, నాగరాజు, సుదశ్రీ, ఆశ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి

నరసాపురం రూరల్: రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఆర్‌సీటీఏ) ఆధ్వర్యంలో రిటైర్డ్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడిందని సంఘ అధ్యక్షుడు వి రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. నరసాపురం శ్రీవైఎన్ కళాశాలలో నిర్వహించిన ఆర్‌సీటీఏ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ అధ్యాపకులు చర్చిల్ డానియేల్, బి విజయకుమార్, నందుల సీతారామారావు తదితరులు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ తొలుత ఇద్దరు సభ్యులతో ప్రారంభమై నేడు 23మందికి చేరిందన్నారు. రాష్టస్థాయిలో రిటైర్డ్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి ఆర్‌సీటీఏ చేస్తున్న కృషిని, చేస్తున్న కార్యాచరణ వివరించారు. ఏలూరు, భీమవరం, నరసాపురం ఆర్‌సీటీఏ యూనిట్ల నుండీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు హాజరయ్యారు.

మంచి అలవాట్లతో ఉన్నత భవిష్యత్తు

పోడూరు: విద్యార్థులు చదువుతో పాటు మంచి అలవాట్లను కలిగి ఉండడం ద్వారా ఉన్నత భవిష్యత్తు పొందవచ్చని పండితవిల్లూరు జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం వీరవల్లి సత్యప్రియరామ్ అన్నారు. స్థానిక హైస్కూలులో మంగళవారం బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో హెచ్‌ఎం సత్యప్రియరామ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చక్కని క్రమశిక్షణ, తల్లిదండ్రులు, పెద్దల పట్ల గౌరవంతో నడుచుకోవాలన్నారు. మహిళాపోలీసు ఎస్.దేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కారేపల్లి జయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ పి.మీనా, ఎంపీహెచ్ఏ జె.వేణుగోపాల్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.